


PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥సంపుటి:1 ॥ సంచిక: 56 ॥ గురువారం ॥ 23-7-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

23 జూలై 2026 - గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - తె. 5:56 సూర్యాస్తమయం - సా. 6:48 తిథి నవమి ఉ. 7:03 వరకు తరువాత దశమి సంస్కృత వారం బృహస్పతి వాసరః నక్షత్రం విశాఖ రా. 1:36ం వరకు తరువాత అనురాధ యోగం శుభ రా. 7:12 వరకు కరణం కౌలవ ఉ. 7:03 వరకు తైతుల రా. 8:07 వరకు వర్జ్యం తె. 5:16 నుండి ఉ. 7:03 వరకు దుర్ముహూర్తం ఉ. 10:14 నుండి ఉ. 11:05 వరకు మ. 3:22 నుండి సా. 4:14 వరకు రాహుకాలం మ. 1:59 నుండి మ. 3:35 వరకు యమగండం తె. 5:56 నుండి ఉ. 7:32 వరకు గుళికాకాలం ఉ. 9:09 నుండి ఉ. 10:46 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:20 నుండి తె. 5:08 వరకు అమృత ఘడియలు మ. 3:55 నుండి సా. 5:41 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:56 నుండి మ. 12:48 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున







# ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి!

**రాహుల్ గాంధీపై పోలీసుల దాడి దారుణం**

**మోదీని దించి రాహుల్ ను ప్రధాని చేయాలి**

**ప్రశ్నిస్తున్నందుకే నాపై రెండు పార్టీల ఉమ్మడి కుట్రలు**

**నీట్ పేపర్ లీక్ వెనుక కేటీఆర్ బినామీ సంస్థ**

**కొండంగల్ లో ర్యాలీ, ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**

దేశ ప్రజలంతా ఏకమై ప్రధాని నరేంద్ర మోదీని అధికారంలో నుంచి గద్దె దించి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని దేశ తదుపరి ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొడంగల్‌లో నిర్వహించిన భారీ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కొడంగల్, జూలై 22 : జంతర్‌మంత ర్‌లో విద్యార్థులకు మద్దతుగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీచార్జీని రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియు త నిరసన తెలిపే హక్కును అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిందని, అలాంటి హక్కులను కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంట్‌లో చర్చకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని విమర్శించిన ఆయన, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి విద్యార్థులపై దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. పలువురు విద్యార్థు లు అదృశ్యమయ్యారని, (మిగతా 2వ పేజీలో)



## ఢిల్లీలో సీఎం చంద్రబాబుని కలిసిన మంత్రి కొండపల్లి

**రెండు రోజులు ఢిల్లీ పర్యటన**

**వివరాలు సీఎంకు తెలిపిన మంత్రి**

విజయనగరం, జూలై 22 : రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం ఢిల్లీ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన వివరాలను మంత్రి సీఎంకు వివరించారు. స్త్రీ నిధి ద్వారా్రావీఛీవీజు పథకం అమలుపై కేంద్ర కార్యదర్శితో చర్చించడం, పీఎంఎఫ్ఎంఈ పథకం కింద స్త్రీ నిధి ద్వారా ూఎ+ మహిళలకు అందించే రుణాలకు కూడా వడ్డీ రాయితీ ఇచ్చే అంశాలపై చర్చించినట్టు మంత్రి.. సీఎంకు తెలిపారు. అలాగే కడప జిల్లాలోని కొప్పర్తిలో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు, ఎస్కే యూనివర్సిటీ, విజయనగరం జేఎన్‌టీయూలో ఎంఎస్ఎంఈ ఎక్స్‌టెన్షన్ సెంటర్ల ఏర్పాటు కార్యాచరణను వేగవంతం చేయాలని కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (మీవీజు) శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ, సహాయ మంత్రి శోభా కరంద్లాజేను కలిజి విజ్ఞప్తి చేసిన విషయాన్ని కూడా మంత్రి సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

## బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ప్రభుత్వాన్ని కలిసే అవకాశం లేదు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు తమ సమస్యలను ప్రభుత్వానికి వినిపించే అవకాశం కూడా లేకుండా పోయిందని, మంత్రులను సైతం ప్రజలు కలిసే పరిస్థితి లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత జిల్లా కలెక్టర్లకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్, జూలై 22: అనంతరం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి వా రం ఒక మంత్రి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా అందిన వినతిపత్రాల్లో అధిక భాగం ఇళ్లకు సంబంధించినవేనని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంలో సొంత ఇల్లు కల నెరవేరుతుందనే ఆశతో ప్రజలు ఉ న్నారని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వం మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసింద ని, అందులో తొలి దశలో 4.5 లక్షలు, రెండో దశలో 2.5 (మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ నుంచి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం

తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం నుంచి అదనంగా వరి కొనుగోలుకు ఆమోదం తెలిపింది. రబీ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి బియ్యం కొనుగోలు లక్ష్యాన్ని మరో 8 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటీ) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో తెలంగాణ నుంచి బియ్యం కొనుగోలు లక్ష్యం గతంలో నిర్ణయించిన 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలుకు సమానమని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

హైదరాబాద్, జూలై 22: కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వాగతించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతుల ప్రయోజనా లను కాపాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు ఈ నిర్ణయం నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రజాప్ర తినిధులు చేసిన విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025--26 ప్రారంభానికి ముం దు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సంయుక్తంగా సమావేశమై తెలంగాణ నుంచి 52 లక్షల మెట్రిక్ టన్నుల వరికి సమానమైన 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయాలని నిర్ణయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో వరి దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, జూలై 8న తాను రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి కేంద్ర (మిగతా 2వ పేజీలో)




## కొడంగల్‌లో కాంగ్రెస్ ఓట్ల తొలగింపునకు బీజేపీ-బీఆర్ఎస్ కుట్ర: రేవంత్ రెడ్డి

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే ఓటర్లను లక్ష్యంగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నాయని ఆయన విమర్శించారు.

కొడంగల్, జూలై 22: బుధవారం కొడంగల్‌లో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (దీూాలు) సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పేర్లు వేరైనా బీజేపీ, బీఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు వైపులా వ్యవహరిస్తున్నాయని అన్నారు. కొడంగల్ లో తన రాజకీయ బలాన్ని దెబ్బతీయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌ను బలహీనపరచాలన్నదే వారి ఉద్దేశమని ఆరోపించారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగిం చే ప్రయత్నం జరుగుతోందని, ఇది ప్రత్యక్షంగా ఎదుర్కోలేక చేస్తున్న పరోక్ష దాడి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కుట్రను కొడంగల్ ప్రజలే తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 3తో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో (మిగతా 2వ పేజీలో)

# నేటి రాశి ఫలాలు

మేషం: చేపట్టిన పనులు అతి కష్టం మీద పూర్తవుతాయి. స్థిరాస్తి వ్యవహారాలలో పెద్దలతో ఆలోచించి మాట్లాడాలి. వృత్తి వ్యాపారాలు మిశ్రమంగా సాగుతాయి. ఉద్యోగాలలో అధికారుల నుండి వ్యతిరేకత పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. సంతాన ఉద్యోగ ప్రయత్నాలు నిరుత్సాహపరుస్తాయి.

వృషభం: ముఖ్యమైన వ్యవహారాలలో సోదరుల సహాయంతో ముందుకు సాగుతారు. అవసరానికి రావలసిన సోమ్ము అందుతుంది. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమౌతాయి. గృహ వాతావరణం సంతోషకరంగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగ పరంగా అనుకూల వాతావరణం ఉంటుంది. దైవ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మిధునం: నేత్ర సంభందిత అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ఆర్థికంగా మరింత ఇబ్బందికర వాతావరణం ఉ ంటుంది. నిరుద్యోగులకు లభించిన అవకాశములు సద్వినియోగం చేసుకోవడంలో విఫలమౌతారు. వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు అందుతాయి.

కర్కాటకం: సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. అనుకున్న పనులలో జాప్యం కలిగిన నిదానంగా పూర్తిచేస్తారు. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. ధన సంబంధిత విషయాలు సంతృప్తికరంగా సాగుతాయి. వ్యాపారాలలో నూతన పెట్టుబడులు అందుతాయి. వృత్తి ఉద్యోగాలలో హోదాలు పెరుగుతాయి.

సింహం: చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. వ్యాపారాలలో నూతన సమస్యలు చికాకు పరుస్తాయి. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఋణదాతల నుండి ఒత్తిడి పెరుగుతుంది. ఉదర సంబంధ అనారోగ్య సమస్యలు భాదిస్తాయి. ఇతరులతో వివాదాలకు దూరంగా ఉ ండటం మంచిది.

కన్య: ఆర్థిక పరంగా అనుకూల వాతావరణం ఉంటుంది. గృహమున శుభకార్య విషయంపై ప్రస్తావన వస్తుంది. సంఘంలో ప్రముఖుల నుండి విశేషమైన ఆదరణ లభిస్తుంది. సంతాన ఉద్యోగ వివాహ ప్రయత్నాలు అనుకూలస్తాయి. బంధు మిత్రుల సహాయంతో కొన్ని పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగమున అదనపు బాధ్యతల నుండి ఉపశమనం పొందుతారు.

తుల: కష్టపడినా శ్రమకు తగిన ఫలితం ఉండదు. వృత్తి వ్యాపారాలలో స్వంత ఆలోచనలతో పనులు చెయ్యడం మంచిది. ఉద్యోగమున సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. వ్యాపార వ్యవహారాలు ఆశాజనకంగా సాగుతాయి. ఇంటా బయట అనుకూల వాతావరణం ఉంటుంది. బంధువులలో చిన్నపాటి వివాదాలు ఉంటాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు కలుగుతాయి. చేపట్టిన పనులు మధ్యలో నిలిచిపోతాయి. ఇతరుల ప్రవర్తన వలన మానసిక అశాంతి కలుగుతుంది. వృత్తి వ్యాపారాలు మందగిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు నిరుత్సాహపరుస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి.

ధనస్సు: దూర ప్రయాణాలు వాయిదా వెయ్యడం మంచిది. సంతాన వ్యవహారాలు సమస్యాత్మకంగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో గందరగోళ పరిస్థితులుంటాయి. విద్యార్ధులు మరింత కష్టపడవలసి వస్తుంది. ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు విసుగు కలిగిస్తాయి. విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త అవసరం.

మకరం: ముఖ్యమైన వ్యవహారాలలో జీవిత భాగస్వామి సలహా తీసుకొని ముందుకు సాగడం మంచిది. ప్రభుత్వ అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. సంతాన విద్యా విషయాలు సానుకూల ఫలితాలు ఇస్తాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు కలుగుతాయి. ఉద్యోగమున ఉన్నత పదవులు పొందుతారు.

కుంభం: ధన పరమైన ఆలోచనలు అనుకూలిస్తాయి. వృత్తి ఉ ద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు. బంధు మిత్రులతో సఖ్యత కలుగుతుంది. వ్యాపారాలలో శత్రు సమస్యల నుండి తెలివిగా బయటపడతారు. ఇంటా బయట అనుకూల వాతావరణం ఉంటుంది. కుటుంబ సభ్యులతో పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటారు.

మీనం: మంచి ఆలోచనా జ్ఞానంతో ముందుకు సాగుతారు. నూతన వస్తు వాహనం కొనుగోలు చేస్తారు. దూరప్రాంతాల బందువుల నుండి శుభవార్తలు అందుతాయి. ఉద్యోగమున అధికారుల నుండి ప్రశంసలు పొందుతారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సంతానం విద్యా ఉద్యోగ విషయంలో శుభవార్తలు అందుతాయి.






# మోదీని గద్దె దించండి..

(మొదటి పేజీ తరువాయి)

మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. లాఠీచార్జీలో రాహుల్ గాంధీ గాయపడటాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి, దేశం కోసం త్యాగాలు చేయడం గాంధీ కుటుంబానికి కొత్త కాదన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నుంచి సోనియా గాంధీ వరకు దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని, అధికార పదవుల కంటే ప్రజాసేవను ముందుంచారని పేర్కొన్నారు. తెలంగాణలో 2019 ఇంటర్మీడియట్ ఫలితాల అవకతవకలకు కారణమైన గ్లోబరీనా సంస్థపై అప్పుడే కఠిన చర్యలు తీసుకుని ఉంటే నేటి పరిస్థితులు వచ్చేవి కావని రేవంత్ రెడ్డి అన్నారు.

అదే సంస్థ పేరు మార్చుకుని మళ్లీ ఒప్పందాలు దక్కించుకుందని ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని గుర్తు చేసిన ఆయన, విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసం ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించే వరకు మా పోరాటం ఆగదు. దేశ ప్రజలంతా ఏకమై మోదీని గద్దె దించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కొడంగల్‌లో కాంగ్రెస్ ఓట్ల తొలగింపునకు బీజేపీ-బీఆర్ఎస్ కుట్ర: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా నమోదు కావాలని బీఎల్‌ఏలకు సూచించారు. ఇప్పటివరకు 1,96,620 మంది ఎస్ఐఆర్ దరఖాస్తులు సమర్పించగా, ఇంకా 54,635 మంది (సుమారు 22 శాతం) నమోదు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఓటర్ల పేర్లు తొలగించకుండా బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అర్హుడి ఓటు నమోదుకు కృషి చేయాలని సూచించారు. "ఓటు కోల్పోవడం అంటే తన గుర్తింపునే కోల్పోవడమే" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు ధృవీకరణ ఫారాలను సక్రమంగా నింపేలా పార్టీ కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని, ఓటర్ల వివరాలను ఎన్నికల అధికారులకు అందించాలని బీఎల్‌ఏలకు ఆదేశించారు. జూలై 30 నాటికి కొడంగల్‌లో 100 శాతం ఓటరు నమోదు పూర్తి చేయాలని, ఒక్క అర్హుడైనా ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తనను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించిన కొడంగల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా ఇంకా సమయం సరిపోవడం లేదని ఆయన పేర్కొన్నారు.

## అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కోరినట్లు తెలిపారు.ఆ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం బియ్యం కొనుగోలు లక్ష్యాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి వెల్లడించారు.కేంద్రం కల్పించిన ఈ అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో వినియోగించుకుని అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసి, రాష్ట్ర రైతులకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రేపు తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్

హైదరాబాద్, జూలై 22: నీట్ పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పలు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న యువతపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని ఎన్ఎస్ఈయూఐ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఎ, పీడీఎస్ఈయూ, ఏఐఎఫ్ఎస్, ఏఐఎస్ బీ, ఏఐపీఎస్యూ సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతు తెలపాలని, అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించి ఈ బంద్ ను విజయవంతం చేయాలని ఎన్ఎస్ఈయూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ప్రభుత్వాన్ని కలిసే అవకాశం లేదు

(మొదటి పేజీ తరువాయి)

లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని, పేదలు తాము పుట్టి పెరిగిన ప్రాంతంలోనే గౌరవప్రదంగా నివసించేలా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్మించే ఫ్లాట్ల విలువ రూ.40 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉంటుందని, లబ్ధిదారులకు అపార్ట్‌మెంట్‌తో పాటు ఆ భూమిలో వాటా కూడా కల్పిస్తామని చెప్పారు.

ప్రస్తుతం 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్స్‌ను చేపడుతున్నామని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా కొత్త పథకం కింద మీ సేవ, వాట్సాప్ లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తుల్లో పరిష్కరించగల అన్ని అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

అలాగే, నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతపై, అలాగే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

నీట్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.



# దద్దరిల్లిన పార్లమెంట్

### నీట్ వివాదంపై ప్రతిపక్షాల నిరసన.. విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్!

### కేంద్రానిది నియంతృత్వ వైఖరి.. మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ తీవ్ర ధ్వజం

న్యూఢిల్లీ, జులై 22: మరోవైపు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వం కాదని, నియంతృత్వ ప్రభుత్వమని విమర్శించారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎంపీలకు గౌరవం ఇవ్వట్లేదని, అన్యాయాన్ని ప్రశ్నించకుండా నిరసనకారులను అడ్డుకోవడానికే ఇటువంటి చర్యలకు దిగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పోరాటాన్ని అణచివేయాలని చూస్తే రాబోయే రోజుల్లో లక్షలాది మంది ప్రజలు రోడ్లపైకి వస్తారని ఖర్గే హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రతిపక్ష ఎంపీలంతా నలుపు రంగు దుస్తులు ధరించి పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో పాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా తదితర విపక్ష నేతలంతా నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్ వెలుపల ధర్నా నిర్వహించారు. విద్యార్థులు లేవనెత్తుతున్న న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, అలాగే వీటన్నింటికీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నీట్ రద్దుకు టీవీకే డిమాండ్ నీట్ పేపర్ లీక్ అంశంపై ఢిల్లీలో ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళనకు తమిళనాడు సీఎం విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది.

శ్వేత

సంపాదకీయం

గురువారం 23-7-2026

# ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు!

తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే... పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదేశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు.

రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు.

కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది. నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

# హెటిరో ఫార్మాతో ఇంటర్ బోర్డు ఒప్పందం

**విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు**

**నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రత్యేక చర్యలు**

**300 మంది యువతకు అవకాశాలు**




హైదరాబాద్, జూలై 22: తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ఇంటర్ విద్యాశాఖ కీలక అడుగు వేసింది. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య అనుసంధానం పెంచేందుకు ప్రముఖ ఫార్మా దిగ్గజం హెటిరో ఫార్మాస్యూటికల్స్ తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇంటర్ విద్యాశాఖ సంచాలకురాలు ఐఏఎస్ అభిలాష అభినవ్, హెటిరో సంస్థ ప్రతినిధుల సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జేడీ యెంక్యా నాయక్, ఒకేషనల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న రాణి, హెటిరో హెచ్ ఆర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ వెంకట జయపాల్ రెడ్డి, హెచ్ ఆర్ ప్రతినిధులు మాధురి, కర్ణకంటి వేణుమాధవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

ఈ ఒప్పందంలో భాగంగా హెటిరో ఫార్మా ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఇంటర్న్ షిప్ లు, క్యాంపస్ రిక్రూట్ మెంట్ లు నిర్వహించనున్నారు. ముఖ్యంగా లైఫ్ సైన్సెస్, ఒకేషనల్ కోర్సులు చదివిన విద్యార్థులకు ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కళాశాలల్లో ప్రయోగశాలల అభివృద్ధికి హెటిరో సంస్థ సహకారం అందించనుంది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని, ఈ భాగస్వామ్యంతో ఫార్మా రంగంలో వారికి సుస్థిరమైన ఉద్యోగాలు లభిస్తాయని ఇంటర్ విద్యాశాఖ సంచాలకురాలు అభిలాష అభినవ్ ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇంటర్ పూర్తయిన 300 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు హెటిరో హెచ్ ఆర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ వెంకట జయపాల్ రెడ్డి వెల్లడించారు. ఇంటర్ విద్యాశాఖతో ఒప్పందం కుదుర్చుకోవడం తమకు గర్వకారణమని ఆయన అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా వృత్తి విద్యా కోర్సులను మరింత బలోపేతం చేయడంతో పాటు పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు మార్గం సుగమం అవుతుందని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ యువత ఉజ్వల భవిష్యత్తుకు ఈ పరిశ్రమల అనుసంధానం ఎంతగానో తోడ్పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## గవర్నర్ కోటా MLC లేదా కైకలూరు

# టీడీపీ ఇంచార్జిగా అవకాశం ఇవ్వండి

**సీఎం చంద్రబాబును కోరిన కొత్త నాగేంద్రకుమార్ (నాగబాబు)**

అమరావతి, జూలై 22: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ (నాగబాబు) ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రం సమర్పించి, గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుని (మీజ)గా లేదా కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ... తెలుగు విద్యార్థి విభాగం నుండి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వరకు గత 35 సంవత్సరాలుగా పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నానని తెలిపారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా, ఉమ్మడి కృష్ణా (ప్రస్తుత ఏలూరు) జిల్లాలో కాపు సామాజిక వర్గ నేతగా గుర్తింపు తెచ్చుకున్నానన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ శ్రేణుల ఆదరాభిమానాలు పొందానని పేర్కొన్నారు.

గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు యువత కార్యాలయ కార్యదర్శిగా, జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శిగా, 2014-2019 మధ్య కృష్ణా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (ఋణూ) చైర్మన్ గా, ఉండి నియోజకవర్గ పరిశీలకునిగా తన వంతు సేవలు అందించానని గుర్తుచేశారు. అలాగే 2009-2014 మధ్య జరిగిన సార్వత్రిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా ఎలక్షన్ మానిటరింగ్ సెల్ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించానన్నారు.

కైకలూరు నియోజకవర్గ టీడీపీ ప్రచార కార్యదర్శిగా, 2019 ఎన్నికల్లో పెడన పరిశీలకునిగా, నూజివీడు, ఆకివీడు మున్సిపల్ ఎన్నికలు సహా తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో శ్రీకాళహస్తి పరిశీలకునిగా విజయవంతంగా పనిచేశానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాల్లో నాయకులతో, కార్యకర్తలతో పనిచేసిన అనుభవం తనకు ఉందన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా నిబద్ధతతో ఉన్నానని, కూటమి పొత్తు ధర్మాన్ని గౌరవించే క్రమశిక్షణ గల కార్యకర్తగా తనకు ఈ అవకాశం ఇవ్వాలని సీఎంను అభ్యర్థించారు.

కొత్త నాగేంద్రకుమార్ అభ్యర్థనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పార్టీ కోసం ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, అభ్యర్థనను తప్పకుండా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

## నీట్ పేపర్ లీక్‌పై చర్చకు సిద్ధం..

# కేంద్రం కీలక ప్రకటన!

**సభ నుంచి ఏ సమస్యపై పారిపోం: కిరణ్ రిజిజు**

**స్పీకర్‌తో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ**

**తమ వద్దకే రావాలన్న సీజేపీ**




న్యూఢిల్లీ, జులై 22: నీట్ ప్రశ్నపత్రం లీకేజీ మరియు విద్యార్థుల నిరసనలపై పోలీసుల చర్యల పట్ల ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై పార్లమెంట్‌లో పూర్తిస్థాయి చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది. విద్యార్థుల సంక్షేమమే తమకు తొలి ప్రాధాన్యమని, ఈ అంశంపై సభలో సమగ్ర చర్చ జరగాలని కోరుకుంటున్నామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏ సమస్య నుంచీ పారిపోదని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే పనులను ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పారు. కాంగ్రెస్ నాయకులతో పాటు అఖిలేష్ యాదవ్ వంటి ప్రతిపక్ష నేతలందరూ సభా నిబంధనల ప్రకారం తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేయవచ్చని, అయితే చర్చకు ముందే షరతులు విధించడం అంటే చర్చను తప్పించుకోవడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ చర్చ ప్రకటన వెలువడిన వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంట్ ప్రాంగణంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ విభాగానికి సంబంధించి సభలో చర్చ జరిపే తేదీ, సమయ వ్యవధిని ఖరారు చేసేందుకు తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని స్పీకర్‌ను ప్రభుత్వం కోరింది. మరోవైపు, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలుపుతున్న కాక్రోచ్ జనతా పార్టీ కూడా ఈ పరిణామాలపై స్పందించింది. తమతో చర్చలు జరపాలనుకుంటే ప్రభుత్వ ప్రతినిధులే నేరుగా తమ వద్దకు రావాలని, తమ నిబంధనలు మరియు షరతులకు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వీడియోలు చూసే సమయం లేదు

**సీజేపీ పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు!**

**సమయం వృథా చేయొద్దన్న సీజేఐ**



న్యూఢిల్లీ, జులై 22: కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన 'చలో సంసద్' మార్చ్‌లోని నిరసనకారులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా స్పందిస్తూ.. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. పోలీసు చర్యకు సంబంధించిన వీడియో ఆధారాల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా, తమకు వీడియోలు చూసే సమయం లేదని సీజేఐ వ్యాఖ్యానించారు. కాగా, ఈ అంశంలోకి తమను లాగొద్దంటూ ఢిల్లీ హైకోర్టు కూడా అత్యవసర విచారణకు నిరాకరించిన నేపథ్యంలో పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, అక్కడ కూడా చుక్కెదురైంది.

# కూలీలకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యం

సూర్యాపేట, జూలై 22

జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ కూలీలకు ఉపాధి హామీ పనులు విస్తృతంగా కల్పించాలని, వి.బి.జి. రాంజీ పథకం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, కరువు పరిస్థితుల్లో గ్రామీణ కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి అవకాశాలు కల్పించడం అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా వి.బి.జి. రాంజీ పథకం కింద మ్యాజిక్ సోక్ పిట్స్, పర్క్యులేషన్ ట్యాంకులు, ఫార్మ్ పాండ్స్, ఓపెన్ వెల్స్, మ్యాజిక్ డ్రైన్స్ వంటి నీటి రీఛార్జ్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతన గ్రామ పంచాయతీల్లో మంజూరైన సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇందిరమ్మ, నాన్-ఇందిరమ్మ ఇళ్లకు మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, ఫొటోలు



అప్‌లోడ్ చేసిన వెంటనే నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. అలాగే వీఓ, ఎస్‌హెచ్‌జీ భవనాల వద్ద సి.ఎస్.సి. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, రైతులు సొర, బీర, దోస, బెండ వంటి కూరగాయల సాగు చేపట్టి అధిక ఆదాయం పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు. సెర్ప్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ సంఘానికి ఒక ఫిష్ పాండ్ ఏర్పాటు చేయాలని, నూతనకల్, గరిడేపల్లి మండలాల్లో విజయ డెయిరీ సహకారంతో మిల్క్ చిల్లింగ్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామ పంచాయతీ యాక్షన్ ప్లాన్లు సిద్ధం చేయాలని, జూలై నెలకు సంబంధించిన అన్ని శాఖల పురోగతి నివేదికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డీఆర్‌డీఓ సన్యాసయ్య, డీపీఓ యాదగిరి, ఇంజినీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా ముఠా అరెస్ట్.. 11.767 కిలోల గంజాయి స్వాధీనం

హైదరాబాద్, జూలై 22



హైదరాబాద్‌లో గంజాయి అక్రమ రవాణాపై ఈగల్ ఫోర్స్ (జూూ+ూజు ఖీశీతీఎవ) ప్రత్యేక బృందం మరో విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించింది. ఈగల్ ఫోర్స్ ప్రాంతీయ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్, ముషీరాబాద్ పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త దాడిలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 11.767 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.5.88 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను బూర్తి రాజు కుమార్, యర్రగుల లక్ష్మీ జగదీష్, మరంపూడి రవి రాజుగా గుర్తించారు. వీరంతా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని పోలీసులు వెల్లడించారు. విశాఖపట్నం నుంచి రైలులో గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడు రేశ్వంత్ అలియాస్ నిమ్ము పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తులో భాగంగా, అరెస్టైన నిందితుల్లో జగదీష్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం (బీఏ) విద్యార్థి అని, ఇటీవల కొనుగోలు చేసిన మోటార్‌సైకిల్‌కు నెలవారీ ఈఎంఐలు చెల్లించేందుకు ఈ అక్రమ రవాణా ముఠాలో చేరినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ అధికారులు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిత్యం నిఘా ఉంచాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

# నాగన్న సంతాప సభను విజయవంతం చేయండి

సూర్యాపేట, జూలై 22

ప్రజా గాయకుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను ఈ నెల 25న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయగిరి తెలిపారు. ఈ సభకు కవులు, కళాకారులు, కళాభిమానులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నాగన్న సంతాప సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ, కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఐదు దశాబ్దాల సాంస్కృతిక ఉద్యమంలో అనేక మంది కళాకారులను తీర్చిదిద్దిన గొప్ప ఉద్యమ నాయకుడని కొనియాడారు. ఎన్నో కష్టనష్టాలు, పోలీసు నిర్బంధాలను ఎదుర్కొంటూనే నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో తన ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించారని చెప్పారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారానే నాగన్నకు



నిజమైన నివాళి అర్పించినవారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు కంచనపల్లి సైదులు, జిల్లా కార్యదర్శి ఎర్ర ఉమేష్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లె వెంకన్న, గండు నగేష్, సామ నర్సిరెడ్డి, స్వర్ణ, కోటయ్య, సంజీవరెడ్డి, పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

**ఆగస్టు 3 వరకు బీఎల్‌ఓల ఇంటింటి సర్వే గడువు పొడిగింపు**

సూర్యాపేట, జూలై 22

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, తప్పుల్లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో



కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. జూలై 24తో ముగియాల్సిన బీఎల్‌ఓల ఇంటింటి సర్వే గడువును క్షేత్రస్థాయిలో మరింత సమగ్రంగా నిర్వహించేందుకు ఆగస్టు 3 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని, సేకరించిన వివరాల డిజిటలైజేషన్ 87.55 శాతానికి చేరుకుందని తెలిపారు. ఈ ప్రక్రియలో హుజూర్‌నగర్ నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. ఒకే వ్యక్తికి రెండు ఓట్లు నమోదు కావడం, మరణించిన వారి పేర్లు జాబితాలో కొనసాగడం వంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు వివరాలను క్షుణ్ణంగా ధ్రువీకరించాలని సూచించారు. 2026 జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకునే యువతీ, యువకులు ఓటు హక్కు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేలా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి ఓటర్ల జాబితా ప్రక్షాళనలో అధికారులకు సహకరించాలని సూచించారు. జిల్లాలోని ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకొని, బీఎల్‌ఓలు ఇంటికి వచ్చినప్పుడు సరైన సమాచారం అందించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి సీహెచ్ రాజేశ్వరరావు, బీఎస్పీ నుంచి ఎం. స్టాలిన్, బీఆర్ఎస్ నుంచి ఎస్. సత్యనారాయణ, సీపీఎం నుంచి కోట గోపి, వైఎస్సార్‌సీపీ నుంచి బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా ఫోన్ చేసి... చివరికి మోసగాడిగా తేలాడు!

సూర్యాపేట, జూలై 22

ట్రేడ్ లైసెన్స్ బకాయిల పేరుతో వ్యాపారులను బెదిరించి ఆన్‌లైన్ చెల్లింపులు చేయించేందుకు ఓ మోసగాడు రంగంలోకి దిగినట్లు సూర్యాపేట మున్సిపాలిటీ వెల్లడించింది. 7684091060 నంబర్ నుంచి "మల్లేష్" పేరుతో ఫోన్ చేసి, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, లేకపోతే షాపును సీజ్ చేస్తామని బెదిరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఇలాంటి ఫోన్ కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి ఆన్‌లైన్ చెల్లింపులు చేయొద్దని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పేరుతో డబ్బులు వసూలు చేసే అధికారిక విధానం లేదని, సందేహం ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. "ఫోన్‌లో కమిషనర్‌లా మాట్లాడితే కమిషనర్ అయిపోడు... ప్రభుత్వ పేరుతో డబ్బులు అడిగేవారి మాటలు నమ్మే ముందు ఒక్కసారి కార్యాలయానికి వెళ్లి నిర్ధారించుకోవడమే మంచిది" అని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పారదర్శకంగా రైతులకు ఎరువుల పంపిణీ

**పంట విస్తీర్ణానికి అనుగుణంగా సకాలంలో సరఫరా: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

రైతులకు నాణ్యమైన ఎరువులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందేలా చూస్తున్నామని.. పంట విస్తీర్ణానికి అనుగుణంగా అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం గంపలగూడెంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న యూరియా, డీఏపీ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ వివరాలు, రైతులకు అందిస్తున్న సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన సమాచారం స్పష్టంగా అందుబాటులో ఉంచడంతో పాటు, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఎయిమ్స్) యాప్ అందుబాటులో ఉందని.. దీన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకుని సమగ్ర వ్యవసాయ సేవలను పొందాలని సూచించారు. ప్రతి ఎరువుల దుకాణంలో ప్రత్యేక సమాచార కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యలు ఉంటే కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ నంబర్ 91549 70454 లేదా స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.



# విద్యార్థుల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ పోరాటం: కాంగ్రెస్ నేతలు

**పేపర్ లీకేజీలపై కేంద్రం సమాధానం చెప్పాలి -- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

సూర్యాపేట, జూలై 22

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకులు, అవకతవకలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని సృజన స్కూల్ గ్రౌండ్స్‌లో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగిరెడ్డి మమత సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి చదివించిన తర్వాత పేపర్ లీకేజీల కారణంగా వారి ఆశలు అడియాశ లవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షా వ్యవస్థలో అవినీతి, అక్రమాల వల్ల నిజాయితీగా చదివిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గత 12 సంవత్సరాల్లో 152 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని, అయినప్పటికీ బాధ్యులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. పేపర్ లీక్‌లకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనను అడ్డుకోవడం, లాఠీచార్జీలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించే శాశ్వత సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సూర్యాపేట నుంచి వినిపించే విద్యార్థుల గొంతు ఢిల్లీ వరకు చేరేలా ప్రతి విద్యార్థి "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమంలో నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధుల రక్షణకు ప్రత్యేక కమిటీలు

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ నరసింహా**

సూర్యాపేట, జూలై 22

జిల్లాలో వృద్ధుల (సీనియర్ సిటిజన్ల) రక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీనియర్ సిటిజన్ భద్రత కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత పూర్తిగా వారి వారసులదేనని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధుల వివరాలను సేకరించి, వారికి పోలీసు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృద్ధులను నిర్లక్ష్యం చేసినా, శారీరకంగా లేదా మానసికంగా వేధించినా సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వృద్ధులకు అవసరమైన ఆహారం, వైద్య సేవలు, వసతి వంటి మౌలిక అవసరాలను కల్పించడం కుటుంబ సభ్యుల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులను, వృద్ధులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడంతో పాటు బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా లేదా వేధింపులకు గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా పోలీస్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఎస్పీ నరసింహ కోరారు.



# రోడ్డు భద్రతపై రాజీ లేదు

**అక్రమ పార్కింగ్, ఆక్రమణల తొలగింపునకు గడువు**

సూర్యాపేట, జూలై 22

రోడ్డు ప్రమాదాల్లో ప్రతి ప్రాణం అమూల్యమని, రహదారి భద్రత విషయంలో ఇకపై ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులపై వ్యక్తిగత బాధ్యతతో పాటు భారీ జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజస్థాన్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లో రవాణా, రెవెన్యూ, పోలీసు, వైద్య, విద్య, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, నేషనల్ హైవే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి రోడ్లపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. వచ్చే 45 రోజుల్లో ప్రమాదకర ప్రాంతాల పూర్తి జాబితా సిద్ధం చేసి, నాలుగు నెలల్లో హై-ఇంటెన్సిటీ ఎల్ఈడీ లైట్లు, స్పీడ్ కెమెరాలు, రెట్రో-రిఫ్లెక్టివ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

**హైవేలపై అక్రమ పార్కింగ్‌కు కఠిన చర్యలు**

జాతీయ రహదారుల ప్రధాన మార్గాలు, షోల్డర్లపై భారీ వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాహనాలను నిర్దేశిత లే-బై ప్రాంతాలు లేదా పెట్రోల్ బంకుల వద్ద మాత్రమే నిలపాలని సూచించారు. ప్రతి 75 కిలోమీటర్లకు ఒక లే-బై సదుపాయం కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఈ-చలానాలు, జీపీఎస్ ఆధారిత ఫోటో ఆధారాలతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణలపై ఉక్కుపాదం హైవేల వెంట నిబంధనలకు విరుద్ధంగా ఏర్పడిన దాబాలు, హోటళ్లు, ఇతర వాణిజ్య నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కొత్త నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా, ఇప్పటికే ఇచ్చిన అనుమతులను 30 రోజుల్లో సమీక్షించి అక్రమంగా ఉంటే రద్దు చేయాలని సూచించారు. డ్రోన్ సర్వేల ద్వారా ఆక్రమణలను గుర్తించి తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాద బాధితులకు నగదు రహిత వైద్యం ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందేలా ప్రతి 75 కిలోమీటర్లకు ఒక బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ట్రామా కేర్ కేంద్రాలను మ్యాపింగ్ చేసి, బాధితులకు రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి 15 రోజులకు సమీక్షరోడ్డు భద్రతపై కేవలం సూచనలతో కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించాలనే ఉద్దేశంతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం పౌరుల జీవించే హక్కును పరిరక్షించడం అధికారుల తొలి బాధ్యత అని స్పష్టం చేశారు.

సమావేశంలో డీఆర్వో ప్రేమ్‌రాజ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆర్డీవో పురుషోత్తం రెడ్డి, డీపీఓ యాదగిరి, ఆర్అండ్‌బి ఈఈ సీతారామయ్య, డీఈఓ అశోక్, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.0




# విద్యార్థులపై పోలీసుల దాడి అమానుషం

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

**రాజీనామా చేయాలి: న్యాయవాదుల డిమాండ్**

హనుమకొండ, జూలై 22

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీక్ ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపడుతున్న ఆందోళనలపై ఢిల్లీ పోలీసులు బలప్రయోగం చేయడాన్ని ఖండిస్తూ హనుమకొండ అదాలత్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులపై దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బైరపాక జయాకర్, పులి సత్యనారాయణ, సాయిని నరేందర్, గంధం శివ, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, వలీ ఉల్లా ఖాద్రీ మాట్లాడారు. మాజీ బార్ కౌన్సిల్ సభ్యుడు బైరపాక జయాకర్ మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ మాట్లాడుతూ, నెల రోజులుగా విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడుతుంటే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం, వారిపై దాడులు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. దేశవ్యాప్తంగా న్యాయవాదులు విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. గంధం శివ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ, నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్‌తో పాటు ఆందోళన చేస్తున్న విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. కార్యక్రమంలో వలీ ఉల్లా ఖాద్రీ, కూనూరు రంజిత్ గౌడ్, ఇజ్జగిరి సురేష్, పెండ్యాల అనిల్ కుమార్, సన్నీ, గోదా భిక్షపతి, ఎగ్గడి సుందర్ రామ్, సాయి పవన్, బి.ఎస్. పాణి, రాజబాబు, యోగి రావణ్, బరుపటి వినయ్ కుమార్, డాక్టర్ కొంగ వీరాస్వామి, కుమార్, యుగేందర్, అక్షయ్ కుమార్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య హక్కులపై దాడిని ఖండించిన కాంగ్రెస్

**నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నేతలు**

సూర్యాపేట, జూలై 22



ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులను నిరసిస్తూ సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకుడు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతు భాస్కర్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, విద్యార్థులకు మద్దతుగా శాంతియుత నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీక్‌కు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దానిని అణచివేయడం తగదన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై పోలీసుల వ్యవహారం అభ్యంతరకరమని పేర్కొంటూ, ప్రజల గొంతును అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గోపాలపురం కాలనీలో పోలీస్ ప్రజా భరోసా

**మహిళలు, బాలలం అత్యున్నత ప్రాధాన్యం..**

**ప్రజలకు అండగా పోలీసులు: ఎస్పీ నరసింహ**

సూర్యాపేట, జూలై 22






ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, మహిళలు, బాలల రక్షణతో పాటు సైబర్ నేరాలు, గంజాయి, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న 'పోలీస్ ప్రజా భరోసా' కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపాలపురం కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల వద్దకే పోలీసు సేవలను తీసుకెళ్లి వారికి భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో లిలి'పోలీస్ అక్క'లిలిను నియమించి బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రజల భద్రత కోసం పోలీసులు రాత్రింబవళ్లు గస్తీ నిర్వహిస్తూ కాలనీలు, గ్రామాల్లో నిఘా ఉంచుతున్నారని పేర్కొన్నారు. యువత నేరాలకు పాల్పడి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో 600 సీసీ కెమెరాలను అనుసంధానం చేసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వృద్ధుల రక్షణ కోసం పోలీస్ స్టేషన్ల వారీగా సీనియర్ సిటిజన్ భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రత, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, వృద్ధుల సంక్షేమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, బ్యాంకు వివరాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే వెంటనే 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం షీ టీమ్ సభ్యులు, పోలీస్ కళా బృందం ఆటపాటల ద్వారా మహిళల రక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, 36వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ బి. ఫారూక్, ఎస్ఐలు యాదవేందర్ రెడ్డి, కనకరత్నం, షీ టీమ్ ఎస్ఐ నీలిమ, పట్టణ పోలీసు సిబ్బంది, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ శంకుస్థాపన

హైదరాబాద్, జూలై 22



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పౌర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీలో రూ. 16.53 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీసీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు (యూజీడీ), వర్షపు నీటి కాలువలు, శ్మశానవాటిక అభివృద్ధి, సెంట్రల్ మీడియన్ల నిర్మాణం వంటి పనులు పూర్తయితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. అమీన్‌పూర్‌ను రాష్ట్రంలో ఆదర్శ పట్టణ స్థానిక సంస్థగా తీర్చిదిద్దేందుకు సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని మంత్రి వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్య పనుల ప్రతిపాదనలు అధికారులు పంపిస్తే, వాటి అమలుకు అవసరమైన అదనపు నిధులను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకూ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఎల్ఐజీ గృహాల నిర్మాణం వంటి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి

సూర్యాపేట, జూలై 22




అమెరికాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. ఎస్‌కేఎం (సంయుక్త కిసాన్ మోర్చా) కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థ, రైతాంగం, కార్మిక వర్గం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను బలి చేయడానికి సిద్ధపడుతోందని విమర్శించారు. అమెరికాతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ ఉత్పత్తులు తీవ్రంగా దెబ్బతింటాయని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం విదేశీ కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. రైతులు, కార్మికులు, యువత, చిన్న వ్యాపారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అమెరికాతో జరుగుతున్న అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షుడు లింగంపల్లి భద్రయ్య, రైతాంగ సమితి జిల్లా నాయకుడు నల్లెడ మాధవరెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, గంటా నాగయ్య, పుల్లూరు సింహాద్రి, పిడమర్తి భరత్, బండి రవి, సామ నర్సిరెడ్డి, మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, వీరబోయిన రవి, వజ్జా శ్రీనివాస్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, రాంబాబు, నారాయణ వీరారెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణ మన బాధ్యత: వట్టే జానయ్య యాదవ్ పిలుపు

**గ్రామాల్లో పర్యటన, ప్రజలకు పై అవగాహన కార్యక్రమం**

**మనదీపం, జూలై 22**

దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపడుతున్న రాజూవఎఋశ్రీ ప్రక్రియపై ప్రజల్లో సరైన అవగాహన అవసరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ప్రక్రియలో ఎన్నికల సంఘం మరణించిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లు, అర్హత లేని నమోదులను తొలగించడంతో పాటు కొత్త అర్హులైన ఓటర్లను నమోదు చేస్తోందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రజలు నిర్లక్ష్యం చేస్తే అర్హులైన వారి పేర్లు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి కుటుంబం వెంటనే తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీూూ) లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి వెంటనే సరిదిద్దుకోవాలని కోరారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. "మన ఓటు మన హక్కు. మన ఓటు మన భవిష్యత్తు" అనే నినాదంతో ప్రతి



ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని జానయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని కోరారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందించి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చైతన్యం కల్పిస్తామని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకుంటూ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

## వృద్ధులకు వైద్యుల సూచన: వృద్ధాప్య లక్షణాలన్నీ వ్యాధులు కావు

**హైదరాబాద్, జూలై 22**

వయసు పెరుగుతున్న కొద్దీ శరీరంలో కనిపించే ప్రతి మార్పునూ వ్యాధిగా భావించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు వృద్ధులకు సూచిస్తున్నారు. వృద్ధాప్యం అనేది సహజమైన జీవన ప్రక్రియ అని, దానితో వచ్చే అనేక మార్పులు సాధారణమైనవేనని వారు చెబుతున్నారు. వైద్యుల సూచనల ప్రకారం, జ్ఞాపకశక్తి కొద్దిగా తగ్గడం అంటే తప్పని సరిగా అల్జీమర్స్ వ్యాధి అని కాదు. తాళాలు లేదా ఇతర వస్తువులు ఎక్కడ పెట్టామో కొద్దిసేపు మరిచిపోయినా, తర్వాత స్వయంగా గుర్తించగలిగితే అది డిమెన్షియా లక్షణం కాదని పేర్కొన్నారు. అలాగే నడక నెమ్మదించడం, కాళ్లలో బలహీనత లేదా కొంత అస్థిరత కనిపించడం పక్షవాతం కాదని, వయసు పెరుగుతున్న కొద్దీ కండరాల శక్తి తగ్గడం వల్ల అలాంటి పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. దీనికి మందుల కంటే నిత్యం నడక, వ్యాయామం చేయడం ఉత్తమ పరిష్కారమని సూచించా రు. నిద్ర తగ్గడం లేదా నిద్ర విధానంలో మార్పులు రావడం కూడా వృద్ధాప్యంలో సాధారణమేనని తెలిపారు. అలాంటి సమయంలో ఇష్టానుసారంగా నిద్ర మాత్రలు వాడకూడదని హెచ్చరించారు. పగటి సమయంలో కొంతసేపు ఎండలో గడపడం, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం వంటి అలవాట్లు మంచి నిద్రకు దోహదపడతాయని చెప్పారు.

**వ్యాయామమే ఉత్తమ ఔషధం**

శరీర నొప్పులు, కీళ్ల నొప్పులు కనిపిస్తే అవన్నీ రుమాటిజం లేదా తీవ్రమైన వ్యాధులే అని భావించాల్సిన అవసరం లేదని వైద్యులు పేర్కొన్నారు. వయసు పెరగడంతో నరాల స్పందన మందగించడం, ఎముకల సాంద్రత తగ్గడం వంటి సహజ మార్పుల వల్ల కూడా నొప్పులు రావచ్చని తెలిపారు.




## సమస్యలు లేని విలీనం -- సంపూర్ణ ఉద్యోగ భద్రతకు ఎస్‌డబ్ల్యూఎఫ్‌ను బలపరచాలి

**రీజియన్ జనరల్ బాడీ సమావేశంలో గడ్డం లింగమూర్తి, కె.ఎస్. రెడ్డి పిలుపు**

**సూర్యాపేట, జూలై 22**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తికావడంతో పాటు ఉద్యోగులందరికీ సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర కోశాధికారి కె.ఎస్. రెడ్డి కోరారు. విలీనం, ఉద్యోగ భద్రత, కార్మిక హక్కుల అంశాలపై నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్‌ను రానున్న గుర్తింపు ఎన్నికల్లో బలపరచాలని వారు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రీజియన్ అధ్యక్షుడు కందుల నర్సింహ అధ్యక్షతన జరిగిన రీజియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో రీజియన్ కోశాధికారి బైరు శ్రీకాంత్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ప్రతినిధులు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ రీజియన్‌లోని పని పరిస్థితులు, యూనియన్ చేపట్టిన కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం లింగమూర్తి, కె.ఎస్. రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరూ విలీన ప్రక్రియ త్వరగా పూర్తికావాలని కోరుకుంటున్నారని, అయితే విలీనం ఎలా ఉండాలి, ముందుగా పరిష్కరించాల్సిన సమస్యలు ఏమిటన్న దానిపై సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వం, యాజమాన్యానికి నివేదిక అందించిన సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ మాత్రమేనని పేర్కొన్నారు. కార్మికుల ఐక్య పోరాట ఫలితంగానే 11 శాతం వేతన సవరణ సాధ్యమైందన్నారు. ప్రభుత్వం విలీన ప్రక్రియలో కార్మిక సంఘాల భాగస్వామ్యాన్ని కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఉద్యోగులకు పూర్తి భద్రత, పనిభారం తగ్గింపు, వేధింపుల రహిత వాతావరణం, ఆత్మగౌరవంతో పనిచేసే పరిస్థితులు కల్పించేందుకు ఎస్‌డబ్ల్యూఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని వారు కోరారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో నల్గొండ రీజియన్ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ అనేక కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు నిర్వహించిం దన్నారు. మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక డ్యూటీ చార్టులు, విశ్రాంతి గదుల ఏర్పాటు, అక్రమ చార్జిషీట్లు, డెబిట్‌లకు వ్యతిరేకంగా పోరాడిన సంఘంగా ఎస్‌డబ్ల్యూఎఫ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రానున్న గుర్తింపు ఎన్నికల్లో ఫెడరేషన్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు. ఫెడరేషన్ జెండాను నిలబెట్టేందుకు కృషి చేసిన కార్యకర్తలకు రీజియన్ కమిటీ తరపున అభినందనలు తెలిపారు. సమావేశంలో రీజియన్ సహాయ కార్యదర్శి శ్యాంసుందర్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, రాములు, వివిధ డిపోల అధ్యక్షులు, కార్యదర్శులు రవి, లక్ష్మయ్య, యాదప్ప, నాగరాజు, వెంకటేష్, ఉపేందర్, శ్రీదేవి, అంజలి, రామానుజమ్మ, సంధ్యారాణి, ఇంద్రయ్య, వీరసోములు, వెంకన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాశరధి స్ఫూర్తి భావితరాలకు అందించాలి

**నల్లగొండ, జూలై 22**

తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరీ నిర్మూలన కోసం ఒక చేతిలో కలం, మరో చేతిలో తుపాకీ పట్టుకుని పోరాడిన అక్షర యోధుడు మహాకవి దాశరథి కృష్ణమాచార్య స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మరో గ్రంథాలయ ఉద్యమం తెలంగాణ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. నల్లగొండలోని డీవీఎం కళాశాలలో నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన దాశరథి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ విముక్తి పోరాటంలో దాశరథి పోషించిన పాత్ర, ఆయన రచనలు నేటికీ ప్రజల్లో చైతన్యాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. ప్రజావాగ్గేయకారుడు అంబటి వెంకన్న మాట్లాడుతూ, దాశరథి స్ఫూర్తిని, తెలంగాణ వీరుల త్యాగగాథలను నేటి తరానికి అందించే బాధ్యత తెలుగు భాష ఉపాధ్యాయులదేనని అన్నారు. తరగతి గదుల ద్వారా విద్యార్థుల్లో చరిత్రపై అవగాహన, సామాజిక చైతన్యం పెంపొందించాలని పిలుపునిచ్చారు. శిక్షణా కోర్సు డైరెక్టర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మందుగుల సుశీల మాట్లాడుతూ, దాశరధి కృష్ణమాచార్య కవిత్వం తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ఆయన సాహిత్యం సామాజిక చైతన్యానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో శిక్షణ విషయ నిపుణులు, ప్రముఖ కథారచయిత శీలం భద్రయ్య, సాహితీ మేఖల చండూరు బాధ్యులు మద్దోజు సుధీర్ బాబు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశం, ప్రముఖ గాయకులు నల్ల నరసింహ, గిరి యాదయ్య, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ కనకటి రామకృష్ణ, పొడిచేటి శంకర్, కేతావత్ కిషన్, లగిశెట్టి రాము, రాపోలు పరమేశ్, గుడిపాటి కోటయ్య, కృష్ణారెడ్డి దామోదర్ రెడ్డి, స్వాతి, అలివేలు, లింగంపల్లి హేమలత తదితరులు పాల్గొన్నారు.






## పార్లమెంట్ ముట్టడికి టిడబ్ల్యూజేఎఫ్ పిలుపు

**జూలై 27న జంతర్ మంతర్ వద్ద "ఛలో పార్లమెంట్" నిరసన**

**హైదరాబాద్, జూలై 22**

జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద "ఛలో పార్లమెంట్" పేరుతో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ప్రకటించింది. బుధవారం హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావే శంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఈ వివరాలను వెల్లడిం చారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్లేం దుకు ఈ నిరసన చేపడుతున్నట్లు తెలిపా రు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాని కి పలు కీలక డిమాండ్లను వినిపించారు. కోవిడ్ సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల 50 శాతం రైల్వే ప్రయాణ రాయితీని వెంటనే పునరుద్ధరించాలని, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, పదవీ విరమణ పొందిన జర్నలిస్టుల కోసం జాతీయ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులు ఎలాంటి ఆదాయ వనరు లేక ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని రాష్ట్రాలు మాత్రమే పెన్షన్ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ జాతీయ స్థాయిలో ఏకరీతి విధానం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాల జర్నలిస్టులు నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన పెన్షన్ విధానం అమలుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ పథకాన్ని తీసుకురావాలని కోరారు. కోవిడ్ మహ మ్మారి సమయంలో నిలిపివేసిన జర్నలి స్టుల రైల్వే రాయితీ ఇప్పటికీ పున రుద్ధరిం చకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని టిడబ్ల్యూజేఎఫ్ నాయకు లు పేర్కొన్నారు. జూలై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు వారు పిలుపునిచ్చారు.

## అమీన్‌పూర్‌లో రూ.16.53 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ శంకుస్థాపన

**హైదరాబాద్, జూలై 22**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పౌర మౌలిక సదుపాయాల అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీలో రూ.16.53 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీసీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువలు (యూజీడీ), వర్షపు నీటి కాలువలు, శ్మశానవాటిక అభివృద్ధి, సెంట్రల్ మీడియన్ల నిర్మాణం వంటి పనులు పూర్తయితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. అమీన్‌పూర్‌ను రాష్ట్రంలో ఆదర్శ పట్టణ స్థానిక సంస్థగా తీర్చిదిద్దేందుకు సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని మంత్రి



వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్య పనుల ప్రతిపాదనలు అధికారులు పంపిస్తే, వాటి అమలుకు అవసరమైన అదనపు నిధులను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు.

పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకూ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఎల్ఐజీ గృహాల నిర్మాణం వంటి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు.. మూడు హోటళ్లకు రూ.6 వేల జరిమానా

**హుజూర్‌నగర్, జూలై 22 (మనదీపం):**

పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపడుతున్న హుజూర్‌నగర్ పురపాలక సంఘం అధికారులు బుధవారం హోటళ్లు, రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించిన అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన మూడు హోటళ్లకు మొత్తం రూ.6 వేల జరిమానా విధించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యుల సూచనల మేరకు కమిషనర్ ఆదేశాలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. అశోక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. హోటళ్ల వంటగదులు, ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో లోపాలు గుర్తించిన వారాహి ధాబాకు రూ.3,000, దుర్గాభవాని ధాబాకు రూ.2,000, అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్కు రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. ఆహార భద్రత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.



## ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను త్వరగా నిర్వహిం

**కోదాడ, జూలై 22**

సూర్యాపేట జిల్లాలోని అన్ని పట్టణాల్లో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని, కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను కూడా ఆలస్యం చేయకుండా త్వరితగతిన నిర్వహించాలని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి శ్రీనివాసరావు కోరారు. బుధవారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్యవైశ్య సంఘం బలోపేతం, అభివృద్ధి కోసం తాను ఎప్పటి నుంచో కృషి చేస్తున్నానని తెలిపారు. త్వరలో జరిగే ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో తాను కూడా పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తానని పేర్కొన్న ఆయన, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులందరూ తనకు మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కోదాడ ఆర్యవైశ్య సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.



# హాకీ ప్రపంచకప్‌కు భారత జట్టు ఖరారు

**న్యూఢిల్లీ, జులై 22**

బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న పురుషుల హాకీ ప్రపంచకప్‌కు భారత జట్టును భారత హాకీ సమాఖ్య ప్రకటించింది. ఆగస్టు 15 నుంచి 30 వరకు జరిగే ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ కోసం 20 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. స్టార్ డిఫెండర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇటీవల జరిగిన ప్రో హాకీ లీగ్‌లో ఆడిన నలుగురు ఆటగాళ్లకు ఈసారి ప్రపంచకప్ జట్టులో చోటు దక్కలేదు. డిఫెండర్ అమన్‌దీప్ లక్రా, మిడ్‌ఫీల్డర్లు రాజ్‌కుమార్ పాల్, రబిచంద్ర సింగ్ మొయిరాంగ్థెమ్, ఫార్వర్డ్ సెల్వం కార్తీని తుది జట్టులోకి ఎంపిక చేయలేదు. జట్టులో సమతుల్యత, అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రపంచకప్‌లో భారత్ 'డి' గ్రూప్‌లో పోటీ పడనుంది. ఆగస్టు 15న వేల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనున్న భారత్, ఆగస్టు 17న ఇంగ్లాండ్‌తో, ఆగస్టు 19న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లపై హాకీ అభిమానుల్లో ఇప్పటికే ఆసక్తి నెలకొంది. గత ప్రపంచకప్‌లో భారత్ ఆశించిన స్థాయిలో రాణించలేక తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈసారి మాత్రం మెరుగైన ప్రదర్శనతో టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. ప్రపంచకప్ చరిత్రలో భారత్ ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే విజేతగా నిలిచింది. 1975లో జరిగిన ఫైనల్లో పాకిస్థాన్‌ను ఓడించి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. అలాగే 1971లో కాంస్య పతకం, 1973లో రజత పతకం సాధించిన ఘనత భారత జట్టు ఖాతాలో ఉంది. ప్రస్తుతం ఆ విజయాలను పునరావృతం చేయాలనే పట్టుదలతో భారత జట్టు సన్నద్ధమవుతోంది.



# లెనాక్స్ స్పిన్ మాయ.. కివీస్‌కు సిరీస్

**బార్బడోస్, జులై 22 (రుద్రన్యూస్) :**

న్యూజిలాండ్ యువ ఎడమచేతి స్పిన్నర్ జేడెన్ లెనాక్స్ అద్భుత బౌలింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. వెస్టిండీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో మొత్తం 14 వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ 3-2 తేడాతో సిరీస్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం తన మూడో ద్వైపాక్షిక సిరీస్‌లోనే ఈ ఘనత సాధించిన లెనాక్స్‌కు 'సిరీస్‌లో అత్యుత్తమ ఆటగాడు' అవార్డు లభించింది. ఒక ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్ల జాబితాలో లెనాక్స్ శ్రీలంక స్పిన్నర్ అఖిల ధనంజయతో కలిసి 14 వికెట్లతో పదో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో స్పిన్ దిగ్గజాలు షేన్ వార్న్, అనిల్ కుంబ్లే, షాహిద్ అఫ్రిది ఒక్కో సిరీస్‌లో సాధించిన 13 వికెట్ల రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో భారత్‌కు చెందిన అమిత్ మిశ్రా 18 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, కుల్దీప్ యాదవ్ 17 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. తన ప్రదర్శనపై స్పందించిన లెనాక్స్, కరేబియన్‌లోని స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లపై బౌలింగ్ చేయడం గొప్ప అనుభవమని తెలిపాడు. న్యూజిలాండ్ సీనియర్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ నుంచి ఎన్నో మెళకువలు నేర్చుకున్నానని, ఆయన సలహాలు తన విజయానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని పేర్కొన్నాడు. సిరీస్‌ను న్యూజిలాండ్ కైవసం చేసుకున్నప్పటికీ, బార్బడోస్‌లో జరిగిన ఐదో వన్డేలో వెస్టిండీస్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.







# దేశవాళీ క్రికెట్‌లో బీసీసీఐ కొత్త నిబంధనలు

**ముంబై, జులై 22**

భారత దేశవాళీ క్రికెట్‌లో ఆట నిబంధనలను మరింత కట్టుదిట్టం చేస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పలు కీలక మార్పులను ప్రకటించింది. క్రీడాస్ఫూర్తిని కాపాడడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దేశవాళీ క్రికెట్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకుంది. వచ్చే నెలలో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీ నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఇప్పటికే బీసీసీఐ సమాచారం అందించింది. కొత్త నిబంధనల ప్రకారం ఉద్దేశపూర్వకంగా ఫ్రంట్‌ఫుట్ నోబాల్ లేదా పిచ్‌పై ల్యాండ్ కాకుండా బంతి వేస్తే, సంబంధిత బౌలర్‌పై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఆన్‌ఫీల్డ్ అంపైర్లు ఉద్దేశపూర్వక తప్పిదంగా నిర్ధారిస్తే, ఆ బౌలర్‌ను కేవలం ఆ ఇన్నింగ్స్‌కే కాకుండా మొత్తం మ్యాచ్‌కు సస్పెండ్ చేస్తారు. ఇప్పటివరకు ఇన్నింగ్స్ వరకే పరిమితమైన ఈ శిక్షను ఇకపై మ్యాచ్ మొత్తానికి విస్తరించారు. రెడ్‌బాల్ క్రికెట్‌లో చివరి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయడం లేదా ఫర్ఫీట్ చేయడాన్ని కూడా బీసీసీఐ నిషేధించింది. మ్యాచ్ ఫలితాలను కృత్రిమంగా ప్రభావితం చేసే అవకాశాలను అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే రోజు ఆట ముగిసే ముందు చివరి ఓవర్‌లో వికెట్ పడినా, ఆ ఓవర్‌ను పూర్తిగా పూర్తి చేసిన తర్వాతే స్టంప్స్ ప్రకటించాలని కొత్త నిబంధనలో స్పష్టం చేసింది. దేశవాళీ వన్డే క్రికెట్‌లో డ్రింక్స్ బ్రేక్ సమయంలో హెడ్ కోచ్‌లు పిచ్‌పైకి వచ్చి ఆటగాళ్లతో మాట్లాడేందుకు కూడా బీసీసీఐ అనుమతి ఇచ్చింది. వికెట్‌కీపర్ల గ్లోవ్స్‌కు సంబంధించిన నిబంధనను సవరించి, బంతిని డెలివరీ చేసే సమయంలో మాత్రమే గ్లోవ్స్ వికెట్ల వెనుక ఉంటే సరిపోతుందని పేర్కొంది. కొత్త నిబంధనల అమలుకు సంబంధించి అంపైర్లు, మ్యాచ్ రిఫరీలకు రాష్ట్ర క్రికెట్ సంఘాల ద్వారా ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ నిబంధనలు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వర్తిస్తాయా లేదా అన్న విషయంపై బీసీసీఐ ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఐపీఎల్‌కు ప్రత్యేక ఆట నిబంధనలు అమల్లో ఉండటంతో దీనిపై ఆసక్తి నెలకొంది.



# పాక్ క్రికెటర్లకు 'పాడెల్' శిక్షణ తప్పనిసరి

**లాహోర్, జులై 22**

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్ల ఫిట్‌నెస్, చురుకుదనం, ఫీల్డింగ్ నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు వినూత్న నిర్ణయం తీసుకుంది. లాహోర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో 'పాడెల్' క్రీడను శిక్షణలో భాగంగా తప్పనిసరి చేసింది. కొత్త నిబంధన ప్రకారం అకాడమీలో శిక్షణ పొందే ప్రతి క్రికెటర్ రోజు విడిచి రోజు 40 నిమిషాల పాటు పాడెల్ ఆడాల్సి ఉంటుంది. పీసీబీ సీనియర్ సెలెక్టర్, హై పర్‌ఫార్మెన్స్ డైరెక్టర్ ఆకిబ్ జావెద్ మాట్లాడుతూ, పాడెల్ ద్వారా ఆటగాళ్లలో వేగం, రిఫ్లెక్స్‌లు, ఫిట్‌నెస్, ఫీల్డింగ్ సామర్థ్యం మెరుగుపడుతాయని తెలిపారు. ఇప్పటికే పలువురు ఆటగాళ్లు ఈ క్రీడ ఆడుతున్నప్పటికీ, కోర్టుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దీంతో జాతీయ క్రికెట్ అకాడమీలో ప్రత్యేకంగా పాడెల్ కోర్టును నిర్మించినట్లు వెల్లడించారు. టెన్నిస్, స్క్వాష్ లక్షణాలు కలగలిపిన ఈ క్రీడ చిన్న కోర్టులో ఆడతారు. దీనికి అధిక శారీరక శ్రమ, ఓర్పు అవసరమవుతుందని, సరదాగా ఆడుతూ ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆకిబ్ జావెద్ పేర్కొన్నారు. అకాడమీని మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు బాస్కెట్‌బాల్ కోర్టులు, స్నూకర్ వంటి ఇండోర్ క్రీడల కోసం ప్రత్యేక హాళ్లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే కృత్రిమ మేధ ఆధారిత బౌలింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తుచేస్తూ, జాతీయ క్రికెట్ అకాడమీని ఆటగాళ్లకు రెండో ఇంటిలా మార్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# భారత్ సిరీస్‌కు జింబాబ్వే జట్టు ఖరారు

**హరారే, జులై 22**



భారత్‌తో రేపటి నుంచి ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జింబాబ్వే క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ప్రపంచ ఛాంపియన్ భారత్‌కు గట్టి పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో పలు కీలక మార్పులు చేసింది. స్టార్ ఆల్‌రౌండర్ వెస్లీ మధేవెరే, పేసర్ న్యూమన్ నియామ్‌హూరి జట్టులోకి తిరిగి వచ్చారు. యువ వికెట్‌కీపర్ బ్యాటర్ తఫాడ్జ్వా సిగా తొలిసారిగా టీ20 జట్టులో చోటు దక్కించుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌కు దూరమైన మధేవెరే తిరిగి జట్టులో చేరగా, గాయం నుంచి కోలుకున్న నియామ్‌హూరి కూడా అందుబాటులోకి రావడం జట్టుకు బలాన్నిచ్చింది. బంగ్లాదేశ్ సిరీస్‌లో ఆకట్టుకున్న తనాకా చివాంగా తన స్థానాన్ని నిలబెట్టుకోగా, క్లైవ్ మదాండే, టినోటెండా మపోసా, తషింగా ముసెకివా ఈసారి ఎంపిక కాలేదు. సికందర్ రజా నాయకత్వంలోని జింబాబ్వే జట్టు జులై 23, 25, 26 తేదీల్లో హరారే వేదికగా భారత్‌తో తలపడనుంది. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో జింబాబ్వే టెస్టు, వన్డే సిరీస్‌లను గెలుచుకుని మంచి ఆత్మవిశ్వాసంతో ఉంది. అదే జోరును కొనసాగిస్తూ స్వదేశంలో భారత్‌కు సవాల్ విసరాలని భావిస్తోంది. సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్ల్, తనాకా చివాంగా, బెన్ కర్రాన్, బ్రాడ్ ఎవాన్స్, వెస్లీ మధేవెరే, తడివానాషే మారుమణి, వెల్లింగ్టన్ మసకద్జా, బ్లెస్సింగ్ ముజారబానీ, డియోన్ మైయర్స్, రిచర్డ్ నగరావా, న్యూమన్ నియామ్‌హూరి, మిల్టన్ షుంబా, తఫాడ్జ్వా సిగా.

# అగ్రస్థానానికి అడుగు దూరంలో గిల్

**దుబాయ్, జులై 22**

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) విడుదల చేసిన తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానానికి అత్యంత చేరువగా నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో నిలకడైన ప్రదర్శనతో గిల్ బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ 802 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, గిల్ 801 పాయింట్లతో కేవలం ఒక్క రేటింగ్ పాయింట్ తేడాతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. త్వరలోనే గిల్ నంబర్--1 ర్యాంక్‌ను అధిరోహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల ఆధిపత్యం కొనసాగుతోంది. గిల్‌తో పాటు విరాట్ కోహ్లీ 767 పాయింట్లతో మూడో స్థానంలో, రోహిత్ శర్మ 758 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. దీంతో టాప్--4లో ముగ్గురు భారత బ్యాటర్లు చోటు దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో గిల్ 188 పరుగులు చేయడంతో అతడి ర్యాంకు మెరుగుపడింది. అదే సిరీస్‌లో అద్భుతంగా రాణించిన ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ 249 పరుగులతో నాలుగు స్థానాలు ఎగబాకి ఎనిమిదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ రెండో స్థానంలో ఉండగా,



భారత్‌తో సిరీస్‌లో ఐదు వికెట్లు సాధించిన ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. భారత ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ పది స్థానాలు ఎగబాకి 32వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో న్యూజిలాండ్ ఆటగాడు మైఖేల్ బ్రేస్‌వెల్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని కెరీర్‌లోనే అత్యుత్తమంగా మూడో స్థానానికి చేరుకున్నాడు. ఆఫ్ఘానిస్థాన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# వైభవ్‌పై భజ్జీ ప్రశంసల జల్లు

**న్యూఢిల్లీ, జులై 22**

భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ప్రతిభపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఎలాంటి భయం లేకుండా ఆడుతున్న తీరు అసాధారణమని కొనియాడాడు. తన సుదీర్ఘ క్రికెట్ ప్రయాణంలో ఇంత చిన్న వయసులో ఇంత ధైర్యంగా బ్యాటింగ్ చేసిన ఆటగాడిని చూడలేదని పేర్కొన్నాడు. యువ ఆటగాళ్లు తమ సహజశైలిలో ఆడేందుకు భారత క్రికెట్‌లో ప్రస్తుతం అనుకూల వాతావరణం ఏర్పడిందని అభిప్రాయపడ్డాడు. వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను హర్భజన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. తొలి బంతిని ఎలా ఆడతావని ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రశ్నించగా, తనకు అనుకూలమైన బంతి వస్తే తప్పకుండా సిక్సర్ కొడతానని వైభవ్ చెప్పాడని వివరించాడు. చెప్పినట్లుగానే అనుభవజ్ఞుడైన పేసర్ శార్దూల్ ఠాకూర్ వేసిన తొలి బంతినే సిక్సర్‌గా మలిచి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడని తెలిపాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్ ద్వారా భారత్ తరఫున అత్యంత పిన్న వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. తొలి సిరీస్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా, త్వరలో జింబాబ్వేతో జరగనున్న టీ20 సిరీస్‌కు మరోసారి జట్టులో చోటు దక్కించుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో తన ప్రతిభను నిరూపించుకునేందుకు వైభవ్‌కు మరో అవకాశం లభించింది.





# 'స్పిరిట్' షూటింగ్ 40% పూర్తి

**హైదరాబాద్, జులై 22**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'స్పిరిట్' చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అమెరికాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా సినిమా పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'స్పిరిట్' చిత్రీకరణలో ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా సినిమాను రూపొందిస్తున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదలైన ప్రచార చిత్రాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ వేగంగా సాగుతుండటంతో త్వరలోనే విడుదల తేదీతో పాటు ఇతర వివరాలపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ శక్తివంతమైన పోలీసు అధికారి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఆయన సరసన తృప్తి డిమ్రి కథానాయికగా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కార్యక్రమంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రముఖ చిత్రంలోని పాటకు ఆయన వేసిన స్టెప్పులు అక్కడున్న వారిని ఆకట్టుకోగా, ఆ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది.

# ధనుష్‌తో మురళీకిశోర్ కొత్త సినిమా?

**హైదరాబాద్, జులై 22**

'లెనిన్' సినిమాతో విజయాన్ని అందుకున్న దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి తన తదుపరి చిత్రంపై దృష్టి సారించారు. గ్రామీణ నేపథ్యంతో రూపొందించిన 'లెనిన్' ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో, తన కొత్త చిత్రానికీ అదే తరహా నేపథ్యాన్ని ఎంచుకున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈసారి కథ, పాత్రలు, భావోద్వేగాలు పూర్తిగా భిన్నంగా ఉండేలా రూపొందించినట్లు సమాచారం. ఈ కథ తమిళ అగ్ర నటుడు ధనుష్ ఇమేజ్‌కు అనుగుణంగా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే మురళీకిశోర్ ధనుష్‌ను కలిసి కథ వినిపించనున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. కథకు ఆయన ఆమోదం లభిస్తే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్లు సమాచారం. నటీనటులు, సాంకేతిక బృందం, చిత్రీకరణ ప్రారంభం తదితర వివరాలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.





# చిరంజీవికి విలన్‌గా శరత్‌కుమార్?

**హైదరాబాద్, జులై 22**

మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన మన శంకర వరప్రసాద్ గారులిచిత్రంతో కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న ఆయన ప్రస్తుతం పలు ప్రాజెక్టులను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఒకవైపు వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న విశ్వంభర విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న మెగా 158 (తాత్కాలిక పేరు) చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. వాల్తేరు వీరయ్య తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్ మరోసారి తెరపైకి రానుండటంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

**తాజా సమాచారం ప్రకారం ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో చిరంజీవికి ఎదురుగా నిలిచే ప్రధాన ప్రతినాయకుడి పాత్ర కోసం తమిళ సీనియర్ నటుడు శరత్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. నిజ జీవితంలో చిరంజీవి, శరత్‌కుమార్ సన్నిహిత మిత్రులు. గతంలో గ్యాంగ్ లీడర్,లిస్టువర్ట్‌పురం పోలీస్ స్టేషన్ చిత్రాల్లో కలిసి నటించిన వీరిద్దరూ దాదాపు 35 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే సినిమాలో కనిపించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది.**

గతంలో శరత్‌కుమార్ పలు సందర్భాల్లో మాట్లాడుతూ చిరంజీవి తనకు అత్యంత ఆప్తమిత్రుడని, జీవితంలోని క్లిష్ట సమయంలో ఆయన తనకు అండగా నిలిచారని చెప్పారు. మంచి కథ దొరికితే మళ్లీ కలిసి నటించాలని ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నట్లు కూడా వెల్లడించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మలయాళ నటి అనస్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తుండగా, ప్రియమణి, నివేదా పేతురాజ్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. భారీ యాక్షన్ సన్నివేశాలతో పూర్తి స్థాయి గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇటీవలి కాలంలో శరత్‌కుమార్ తెలుగు చిత్రాల్లోనూ వరుసగా కీలక పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. లిఅనే నేను, జయ జానకీ నాయక, భగవంత్ కేసరి, రంగబలి వంటి చిత్రాల్లో ఆయన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.



# మళ్లీ బన్నీతో పూజా హెగ్డే?

**హైదరాబాద్, జులై 22**

**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కొత్త సినిమాపై సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉండగా, కథానాయిక ఎంపికపై ఆసక్తికర ప్రచారం జరుగుతోంది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో కథానాయికగా పూజా హెగ్డేను ఎంపిక చేసినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రాలేదు. ఈ వార్త నిజమైతే, 'అల వైకుంఠపురములో' తర్వాత అల్లు అర్జున్, పూజా హెగ్డే జోడీ మరోసారి వెండితెరపై కనిపించనుంది. ఆ చిత్రంలో వీరిద్దరి జోడీకి ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. లోకేష్ కనగరాజ్ సినిమాలు యాక్షన్, స్టైలిష్ మేకింగ్, వేగవంతమైన కథనంతో ప్రత్యేక గుర్తింపు పొందాయి. అల్లు అర్జున్‌తో ఆయన కాంబినేషన్‌లో రూపొందనున్న ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో తెరకెక్కనున్నట్లు సమాచారం. ప్రస్తుతం కథ, నటీనటుల ఎంపిక, ఇతర ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. అయితే పూజా హెగ్డే ఎంపికపై వస్తున్న వార్తలు ఇప్పటికీ అధికారికంగా ధృవీకరించబడలేదు. చిత్రబృందం నుంచి ప్రకటన వెలువడిన తర్వాతే ఈ క్రేజీ కాంబినేషన్‌పై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.**



# ఆరోగ్యంపై అమితాబ్ స్పష్టత

**ముంబై, జులై 22**

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఆరోగ్యంపై గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాల కు ఆయన స్వయంగా తెరదించారు. తనకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదని, ప్రస్తుతం పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నానని స్పష్టం చేశారు. ఇటీవల తన బ్లాగ్‌లో శస్త్రచి కిత్స అనంతరం కోలుకునే ప్రక్రియ గురించి చేసిన వ్యాఖ్యలను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారని అమితాబ్ తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందిన వ్యక్తి ఎదుర్కొనే పరిస్థితులను ఉదాహరణగా మాత్రమే వివరించానని, అవి తన వ్యక్తిగత ఆరోగ్యానికి సంబంధించినవి కావని చెప్పారు. అర్జెంటీనా-స్పెయిన్ ఫుట్‌బాల్ ఫైనల్ నేపథ్యంలో ఓడిన జట్టు తిరిగి నిలబడే పరిస్థితిని వివరించేందుకే ఆ వ్యాఖ్యలు చేశానని, కానీ వాటిని తన ఆరోగ్యానికి సంబంధించినట్లుగా ప్రచారం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వివరణతో అమితాబ్ ఆరోగ్యంపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. తాను పూర్తి ఆరోగ్యంతో ఉన్నానని, త్వరలో ప్రభాస్ నటిస్తున్న 'కల్కి' సీక్వెల్ చిత్రీకరణలో పాల్గొననున్నట్లు కూడా వెల్లడించారు. దీంతో అభిమానులు ఊరట వ్యక్తం చేస్తూ, 83 ఏళ్ల వయసులోనూ ఆయన అదే ఉత్సాహంతో సినిమాల్లో కొనసాగుతున్నందుకు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా: రేఖ

నటి రేఖ వేదవ్యాస్ తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రయాణం, ఆరోగ్య సమస్యల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. చిన్న వయసులోనే జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని, అనుభవం లేకపోవడంతో ఆ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి సమయం పట్టిందని తెలిపారు. అయితే కాలక్రమేణా పరిస్థితులకు అనుగుణంగా తాను మారిపోయానని చెప్పారు. సినీ కెరీర్‌లో ఒక దశలో పని ఆగిపోవడం తనపై తీవ్ర ప్రభావం చూపిందని, అలాంటి పరిస్థితి మళ్లీ రావద్దని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి రోజులు, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఉపాధి, ప్రేమ ఉండాలని ఆకాంక్షించారు. గతంలో ఎదుర్కొన్న ఆరోగ్య సమస్య గురించి ప్రస్తుతం మాట్లాడేందుకు సిద్ధంగా లేనని రేఖ వేదవ్యాస్ స్పష్టం చేశారు. అది తన జీవితంలోని ఒక అధ్యాయమని, దేవుడి దయతో ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నానని తెలిపారు. ఆ సమయంలో తన కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ముంబైలో నివసిస్తున్నానని, అవసరమైతే హైదరాబాద్‌లోనూ పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.



"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467